ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

❖ ఎవుసం చేయిస్తే తెలుస్తది

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 22: మా కుటుంబానికి తంతోలి శివారులో రెండెకరాల భూమి ఉన్నది. ఇందులో పత్తి, కంది పంటలు తీస్తున్నం. ఇప్పటివరకైతే 3 హెచ్పీ మోటర్నే వాడుతున్నం. దీంతోనే పంటకు నీటి తడులిస్తున్నం. గతంలో రైతులు కరెంటు బిల్లులు కట్టలేకనే నీటి తడులు ఇవ్వడానికి వెనకాముందూ చేసేది. ఇగ ఎప్పుడూ ట్రాన్స్ఫార్మర్లు, మోటర్లు కాలిపోయేది. వీటిని మంచిగ చెపియ్యాలంటే వడ్డీకి పైసలు తెచ్చుడయ్యేది. ఇప్పుడిప్పుడే రైతులు ఈ అప్పుల నుంచి బయటపడుతున్నరు. ఇగ మళ్లీ కాంగ్రెసోళ్ల వస్తే అప్పుల కోసం తిరగాల్సి వస్తది. వీళ్ల ఒక్క పైస కూడా సాయం ఇయ్యరు. మీదికెళ్లి రైతుల నుంచే వసూలు చేస్తరు. కాంగ్రెసోళ్లతో ఎవుసం చేయిస్తే తెలుస్తది రైతుల కష్టం. .

- దొనె అశోక్, రైతు, తంతోలి

❖ కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెప్పాలె..

బజార్‌హత్నూర్, నవంబర్ 22 : మా పాలంలో 3 హెచ్‌పీ మోటర్ వాడి పంటలు పండిస్తున్నాం. రేవంత్‌రెడ్డి చెప్పినట్లు 10 హెచ్‌పీ మోటర్ వాడితే చాలా సమస్యలు వస్తాయి. కరెంట్ లోడ్ ఎక్కువ అయితది. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. పాలాలు ఎండిపోతాయి. రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ అవలంబిస్తున్నది. రైతులందరూ వారికి తగిన బుద్ధి చెబుతరు. కాంగ్రెస్‌పార్టీని పాతాళంలోకి తొక్కేస్తారు. రైతులకు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఉండాలంటే మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించాలె. **-కిర్తి సాయవ్వ, బజార్‌హత్నూర్**

❖ మూడు గంటలంటే మునుగుడే

బోథ్, నవంబర్ 21: మాకు ఎనిమిదెకరాల భూమి ఉన్నది. దీనికి పూర్తిగా సాగునీటి సౌకర్యం ఉంది. బోరు బావికి మోటరు పెట్టుకొని పంటలకు నీటి తడులు ఇస్తున్నం. గిప్పుడు 24 గంటల ఉచిత కరెంట్‌తోనే రెండు పంటలకు అవసరమున్న సమయంలో నీటిని పారిస్తున్నం, ఇగ కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంట్ అంటే మా భూములు తడిసినట్టే. వాళ్లు ఆ మూడు గంటలు సక్కగా ఇయ్యరేరు. వాళ్లను నమ్ముకుంటే ఇగ అంతే. టెన్ హెచ్‌పీ మోటరు పెట్టుకొమ్మని ఉచిత సలహా ఒకటి ఇస్తున్నరు. వీళ్లకసలు ఎవుసం అంటే తెలుసా అనే డౌటు వస్తున్నది. వీళ్లకు రైతులంటే కనీసం ప్రేమ లేదు. గతంలో కూడా గిట్లనే చేసిండ్రు.

- మూర కిరణ్ కుమార్ రెడ్డి
ధన్నూర్ బి.

❖ తప్పు చేసినా కాంగ్రెసోళ్లు గెలవరు..

ఇచ్చోడ, నవంబర్ 22: కాంగ్రెసోళ్లు ధరణి పోర్టల్‌ను తీసేసి రైతులను దోచుకుదమని చూస్తున్నరు. కొత్త పోర్టల్ వస్తే రైతులు రెచెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సిందే. పటేల్, పట్వారీ వ్యవస్థతో భూములు తారుమారయ్యే అవకాశం ఉంటది. గప్పుడు లాంచాలిచ్చినపోతే అధికారులు పనిచేయరు. ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరుపై రాసేసుకుంటరు. గిట్లాంటి దుర్మార్గాలు ఉంటయనే ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పోర్టల్ తెచ్చిండ్రు. రైతుబంధు, రైతు బీమా కల్పిస్తున్నరు.కాంగ్రెసోళ్ల ఇది తీసేస్తం.. కరెంటియ్యం.. బతకనియ్యం అంటున్నరు. వీళ్లు అధికారంలోకి వస్తమని కలలు కంటున్నరు. వీళ్లు తలకిందుల తపస్సు చేసినా మళ్లా వచ్చేది కేసీఆర్ సర్కారే.

- సోనేరావు, రైతు,దుబారిపేట్

❖ చేతి పార్ట్లోళ్ల కథ ఒడిసెంది..

రైతులను ఆగం చేసేందుకు చూస్తున్న చేతి పార్ట్లోళ్ల కథ ఇక ఒడిశింది. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతమని మళ్లోసారి వీళ్ల బుద్ధి బయట పెట్టుకున్నరు. ధరణి వచ్చినంకనే ఆఫీసుల్లా పనులు సక్కగవుతున్నయ్. వీఆర్వోలు, పట్వారీల ఇండ్ల పొంటి, ఆఫీసుల సుట్టూ తిరిగే పని తప్పింది. ధరణి ఉంటనే భూములకు రక్షణ ఉంటది. మళ్లీ పాత పద్ధతి తెస్తే లంచాలు పెరుగుతయ్. మళ్లీ రైతులకు కష్టాలు కొనితెచ్చుకున్నట్టు అయితది. కాంగ్రెసోళ్ల ఆలోచనలు దళారులకు మంచి చేసేటట్లు ఉంటయ్. రైతులు వీళ్లకు ఏం అన్యాయం జేసిండు. అందుకే రైతులెవ్వరూ గీ కాంగ్రెసోళ్ల వైపు చూడరు. మళ్లా కేసీఆరే సీఎం జేసుకోవాలని చూస్తున్నరు.

- బైల లక్ష్మణ్, పీచెర

❖ దళారుల రాజ్యమే..

ఉట్నూర్, నవంబర్ 22 :తెలంగాణ వచ్చినంకనే పంట భూములకు మంచి రోజులు వచ్చినయ్, రైతుల కోసం కేసీఆర్ సారు ఎంతో చేస్తున్నరు. కాంగ్రెసోళ్లది గతంలో దళారుల రాజ్యమే. మళ్లీ ఆ రాజ్యమే తేవాల్నని వాళ్లు చూస్తున్నరు. వాళ్ల మాటలు కూడా గట్లనే ఉన్నయ్. మూడు గంటల కరెంట్ ఇస్తే రైతులు ఎవుసం చేసుడు బంద్ చేస్తరు. ఇగ వాళ్లు చెప్పిందే మొదలైతది. ధరణి పోర్టల్ తోనే పనులన్నీ మంచిగై తున్నయ్. ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పనులయితున్నయని అందరూ చెబుతున్నరు. గిసోంటి పథకాలను తీసేసుడు కరెక్టు కాదు. కాంగ్రెసోళ్లు మంచి పని ఉంటే చెయ్యరు.. చేసేటోళ్లను చెయ్యిరియ్యరు.

- చిన్నబాయి, దంతనేవల్లి

❖ పట్వారీ వ్యవస్థంటే మళ్లీ తిప్పలే..

భీంపూర్, నవంబర్ 22 : గతంలో పట్వారీ వ్యవస్థ కారణంగా ఎన్నో ఇబ్బందులు పడ్డం. మళ్లీ కాంగ్రెస్ వస్తే పట్వారీ వ్యవస్థను తెస్తమంటున్నది. గిప్పుడున్న ధరణి పోర్టల్ మంచిగున్నది. వీళ్ల వస్తే మళ్లీ భూముల కొట్లాటలు పెట్టేటట్లు ఉన్నరు. గతంలో ఈ ప్రభుత్వాలు రైతుల కష్టాలను పట్టించుకోలేదు. ఎన్నో ఇబ్బందులు పడ్డం. ఇప్పుడిప్పుడే మంచి జరుగుతుంటే, వాళ్లు ఒర్రలేసిపోతున్నరు. అయినా వాళ్లు ఆధికారంలోకి వస్తమని కలలు కంటున్నరు. కాంగ్రెస్‌కు తెలంగాణలో అస్సలు చోటే లేదు. వాళ్లను ఎవ్వలూ పట్టించుకోరు. ఇప్పుడంతా కేసీఆర్ జమానే నడుస్తున్నది. ఆయనైతేనే ప్రజలకు, రైతులకు మంచి జరుగుతది.

- నర్సింగ్‌రావు, రైతు, గడ్‌చాంద.

❖ మళ్లీ పీర్లు మార్చే రకం..

బజార్‌హత్నూర్, నవంబర్ 22 : తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు కాగితాలపై రాసిన పేర్లను వైట్‌నర్లతో తొలగించి పేర్లు మార్చిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ అదే కాంగ్రెస్ పార్టీ వారిని గెలిపిస్తే రెవెన్యూ వ్యవస్థలో పాత పద్ధతులు తెస్తామంటున్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థ మళ్లీ వస్తే రైతులకు గోస మొదలైనట్లే. పట్వారీ వ్యవస్థ మళ్లీ రాకుండా, మున్నూరుకాపు కాలమ్‌ను పెట్టడంతో నిజమైన పట్వారీలకి తిప్పలు తప్పవు. పటేల్, పట్వారీ వ్యవస్థతో తిరిగి లంచగొండి, డోజీడీ వ్యవస్థ వస్తుంది. కాంగ్రెస్ గెలిచిది లేదు..నష్టేది లేదు. రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీని తరిమి కొడితేనే రాష్ట్రం బాగుపడుతుంది. ధరణితో ఎలాంటి కష్టాలు లేవు. కావున మళ్లీ కేసీఆర్ సర్కార్ రావాలి.

- చట్ల వినిల్, రైతు,బజార్‌హత్నూర్

..ఎందుకివ్వాలి ఒక్క చాన్స్

గిప్పటికే పదకొండు సార్లిచ్చి నిండా మునిగినం..

- ఏం ఒరుగబెట్టిన్రు.. మమ్మల్ని అప్పుల పాలు జేసిన్రు..
- ఎవుసం వదిలేసి కుటుంబం అంతా కూలీలుగా మారినం..
- గిప్పుడేమో మళ్ల మూడు గంటల కరెంటని వస్తున్నరు..
- 10 హెచ్‌పీ మోటర్లు పెడితే లచ్చ ఖర్చయితది.. మీరిస్తరా..
- కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిస్తున్న రైతన్నలు..

ఆదిలాబాద్, నవంబర్ 22(నమస్తే తెలంగాణ) : రైతులపై లక్షల రూపాయల ఆర్థిక భారం మోపి, అప్పుల ఊబిలోకి నెట్టాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని రైతులు మండిపడుతున్నరు. మూడు గంటల కరెంట్ సరిపోతదని మేం చెప్పినమా.. 10 హెచ్‌పీ మోటార్లు కావాలని అడిగినమా.. అని నిలదీస్తున్నరు. మాకు తెలిసినంత వరకు వ్యవసాయానికి 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు సరిపోతాయంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టి దానికి కావాల్సిన పైపులు, వైర్లు, స్టార్టర్లు ఉన్నీ కొత్తవి కొనాల్నిందేనని, వీటన్నింటికీ లక్ష రూపాయల కంటే ఎక్కువ అవుతుందని చెప్తున్నరు. అంత మొత్తం కావాలంటే అప్పు తేక తప్పదని.. కోరికోరి కొరివితో తల గోక్కోవాలా అని ప్రశ్నిస్తున్నరు. వ్యవసాయం ఎట్లా చేయాలే మాకు తెలుసనని.. ఆ కాంగ్రెసోళ్లు చెప్పే కల్లబొల్లి మాటలు వింటే కరెంట్ కష్టాలు తప్పవని హెచ్చరిస్తున్నరు. 24 గంటలకు బదులు 3 గంటల కరెంట్ మాత్రమే ఇస్తమన్నందుకా.. 10 హెచ్‌పీ మోటర్లతో ముమ్ములను ముంచాలని కుట్రలు చేస్తున్నందుకా.. ఎందుకు అవకాశం ఇవ్వాలని ప్రశ్నిస్తున్నరు. పెద్ద మోటారు పెడితే బావులు, బోర్లలో నీరు తగ్గగా అడుగంటుతాయని, మూడు గంటలు మాత్రమే వచ్చి పోయే కరెంట్‌తో మోటర్లు కాలిపోతయంటున్నరు. అదే జరిగితే నీటి కోసం ఏడవక తప్పదని, మోటర్ల రిపేర్లకు, కూలీలకు ఖర్చు తప్పదని ఆవేదన చెందుతున్నరు. కాం గ్రెస్ కరెంట్ కుట్రల పై రైతులతో మాట్లాడి 'నమస్తే తెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం..

మాన్యాపూర్ వ్యవసాయ పాలంలో పారుబావి నుంచి వద్ద రాయిసెడాం రూపదేవ్

❖ ఉన్నది పోతది.. కష్టాలే ఎదురైతయ్

ఉట్నూర్, నవంబర్ 22 : తెలంగాణ అచ్చినంక ఆర్థికంగా ఇబ్బందులన్నీ పోయినయ్. వానలు పడకపోయినా గిప్పుడు బోర్లతోని నీళ్లిచ్చుకుంటున్నం. 24 గంటల కరంటు ఉండవట్టి అది సాధ్యమైంది. యాసంగిలో కూడా ఎలాంటి రంది లేకుండా పంటలు పండిస్తున్నం. కాంగ్రెసోళ్లకు మూడు గంటల కరెంటు సరిపోతుందని అంటున్నరు. గతంలో వీళ్ల ప్రభుత్వాలు చెయవట్టే వ్యవసాయం దండుగ అనిపించేది. గిప్పుడిప్పుడే ఎవుసం పండుగైంది. మళ్లా వీళ్లు వస్తే ఇగ ఉన్నది పోతది.. కష్టాలన్నీ మీద పడుతయ్. రైతులకు అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్‌కు అందరం మద్దతుగా నిలువాలె. అయినొస్తానే రైతులకు మేలైతది.

- చందన గిరి రాజేశ్వర్, కొత్తగూడ

❖ కాంగ్రెసోళ్ల మాటలు నమ్మం

గుడిహత్నూర్, నవంబర్ 22 : కేసీఆర్ సీఎం అయినప్పటి నుంచి కరెంట్‌తో కష్టాలు తీరి మూడు పంటలు పండిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ చాలు అంటున్నడు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు మూడు గంటల కరెంట్‌తో మూడు గంటల మడి కూడా పారదు. 24 గంటల కరెంట్‌తో పంటలు పండిస్తుంటే, మళ్లా ఎవుసం బంద్ చేపియాని వీళ్లు చూస్తున్నరు. నాకున్న రెండెకరాల పాలంలో రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ఎలాంటి బెంగలు లేకుండా సంతోషంగా పాలంలో పత్తి, కూరగాయలు సాగు చేసుకుంటున్న. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మే స్థితిలో రైతులు లేరు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేసేందుకు రైతులమంతా సిద్ధంగా ఉన్నాం.

- సాతాలే గోవింద్, రైతు, గుడిహత్నూర్

❖ కరెంటియ్యరు.. కటిక చీకట్లే

ఇంద్రవెల్లి, నవంబర్ 22: కాంగ్రెసోళ్లు 24 గంటల కరంట్ అస్సలియ్యరు. మళ్లా కటిక చీకట్ల కాలం తెస్తరు. వీళ్లకు జనాలెట్ల పోయినా పట్టింపుండదు. గతంలో ఎన్ని ఇబ్బందులు పడ్డం. వాటినే ఇంకా మర్చిపోలె. రాత్రుళ్లు బావుల కాడ నిద్ర లేని రోజులు ఎన్నో ఉన్నయ్. ఇగ మళ్లీ వీళ్లను తెచ్చి నెత్తిమీద పెట్టుకుంటే ఏమైతదో అందరికీ తెలుసు. ఎవుసం భూములో బోరుబావులను ఏర్పాటు చేసుకొని రెండు రకాల పంటలు పండిస్తున్నం. కాంగ్రెసోళ్ల గిప్పుడు లేని పోని మాటలు మాట్లాడుతున్నరు. వీళ్లు అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు గని ఉట్టిగ రైతులను గిప్పుడే భయపెడుతున్నరు. అసలు రైతులెవ్వరూ కాంగ్రెస్ ను పట్టించుకుంట లేరు.

- ఆత్రం ధర్మ, రైతు, మోడిగూడ

❖ అప్పుల కోసం తిరగాల్నా

ఉట్నూర్, నవంబర్ 21: తెలంగాణ అచ్చినంకనే రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నది. కాంగ్రెసోళ్లకు 3 గంటలు కరెంటు సాలని అంటున్నరు. వాళ్లు వస్తే మళ్లా పాత కథే మొదలైతది. కరంట్ సక్కగ ఇయ్యరు. మూడు గంటల కరంటుకు పొలమంతా తడవాలంటే రోజులు పడుతది. వాళ్లు ఇప్పినట్టు టెన్ హెచ్‌పీ మోటర్ కొన్నాల్నుండే ఇగ మళ్లీ అప్పుల కోసం తిరగాల్సి వస్తది. ఇగ దళారుల రాజ్యం గిక్కడే మొదలైతది. కాంగ్రెసోళ్లంటనే దళారుల రాజ్యం. మళ్లీ ఆ రాజ్యం కోసం వాళ్లు ప్రయత్నిస్తరు. అందుకే రైతు రాజ్యం ఉండాల్నా.. దళారుల రాజ్యం ఉండాల్నా అనేది మనమే డిసైడ్ చేసుకోవాలి.

- భీంరావు, తేజాపూర్

❖ రైతులు బాగుపడడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు

ఇచ్చోడ, నవంబర్ 22: కొన్నేండ్ల సంది రైతులు ఏ రంది లేకుండా బతుకుతున్నరు. పెట్టుబడి సాయం, 24 గంటల కరంటు, రుణమాఫీ ఇవన్నీ చెయ్యవట్టి ఏడో కుటుంబాలను ఇంత తీర్చిదిద్దుకుంటున్నరు. ఇగ గిదే కళ్ల మంట అయినట్లున్నది. కాంగ్రెసోళ్లు మళ్లీ లొల్లి షురూ జేసిండ్రు. 3 గంటల కరెంటు సాలు అంటున్నరు. ఇప్పటిదాకా మా ఉళ్లే పాలాల కాడ వాడేటియి 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లే. ఇగ ఆ కాంగ్రెస్ పెద్దమనిషి టెన్ హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలె అంటున్నడు. అస్సలు ఆ పెద్ద మనిషికి ఎవుసం అంటే తెలుసా.. ఎంత ఖర్చయితది.. ఎంత ఇబ్బంది యితది.. రైతులెంత గోస పడుతరనేది ఏమన్న ఎరకున్నదా.. . ఈ మోటర్లను రైతులందరూ ఒకేసారి ఆన్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయి. మళ్లా వచ్చేది కేసీఆరే.

- సిద్ధవార్ అంబాజీ, అడిగాం(జీ)

కాంగ్రెస్ 'కాలం'.. పదేండ్లు వెనక్కి..

కౌలుదారు 'కాలమ్'తో రైతులకు అరిగోస తప్పదు..

- అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి మళ్లీ రావొద్దు..
- రైతుల తలరాతలు మార్చే హక్కు ఇంకొకడికి ఎందుకియ్యాలే..
- పైరవీలు, కొట్లాటలు, గొడవలు మాకెందుకు?

ఆదిలాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ) : పటేల్, పట్వారీ వ్యవస్థ, ఆ తర్వాత వచ్చిన రెవెన్యూ వ్యవస్థ.. ఏదైనా సరే రైతులను ఏడిపిందనియే. అధికారులు రాత్రికి రాత్రి పట్టాదారుల పేర్లు మార్చి రైతుల బతుకులను ఆగం చేసేటోళ్లు. రాత పద్ధతిలో ఉన్న రికార్డుల్లో, పహణీల్లో ఇష్టం వచ్చినట్లు మార్పులు-చేర్పులు చేసేటోళ్లు. ఆయన పెన్ను పట్టి రాసింది భూమి. గీసెంది హద్దు. రైతులకు తమ పేరు మీద ఉన్న భూమి పేరేటోళ్ల పేరిట మారిందన్న విషయం కూడా తెలియదు. అక్కరకో, ఆడబిడ్డ పెండ్లికో, కొడుకు చదువుకో భూమి అమ్ముకుందామని చూసే సరికి వాళ్ల పేరిట భూమి ఉండేది కాదు. అప్పుడు మొదలయ్యేది అసలు కథ.. ఎవుసం పక్కన పెట్టి రెవెన్యూ ఆఫీసుల చుట్టూ, వీఆర్వోల చుట్టూ తిరుగుడుకే సరిపోయేది. భూమి కోసం పైరవీలు కొట్లాటలు, గొడవలు, పోలీస్‌స్టేషన్‌లలో పంచాయితీలు.. ఇవేవి తెగక పోతే కోర్టు దాకా పోక తప్పేది కాదు. కోర్టుకు పోయిన ముచ్చట ఎంతకూ తెగక అరిగోస పడాల్సి వచ్చేది. గప్పట్ల ఈ పంచాయితీలన్నీ పహణీలో ఉన్న 31 కాలమ్స్‌తో మొదలయ్యేది. ముందుగా పహణీలో ఉన్న అనుభవదారుకాలంలో భూమి యాజమానిగా ఉన్న రైతు కాకుండా మరొకరి(కబ్జా దారు) పేరు ఎక్కించేటోళ్లు. అది జరిగిన ఏడాదిలోపూ రైతు పహణీ చెక్ చేసుకోలేదా.. వచ్చే ఏడాదికి అనుభవదారు పట్టాదారు అయ్యేటోడు. అసలు పట్టాదారు రోడ్డున పడేటోడు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ గీ పనే చేస్తనని చెప్పుకొని ఓట్లు అడుగుతున్నది. అనుభవదారు (కౌలు)దారు కాలమ్ తీసుకువచ్చి రైతులను మళ్లోసారి మోసం చేయాలని చూస్తున్నరు. భూమిని అమ్ముకోవాలన్నా, కొనాలన్నా.. రైతు వచ్చి వేలిముద్ర పెడితే గానీ సాధ్యం గానీ డిజిటల్ వ్యవస్థ ధరణిని రద్దు చేస్తామంటున్నరు. ధరణిని తీసేసి మళ్లీ రాత పుస్తకాలు తెచ్చి, వీఆర్వోలను పెట్టి, కౌలుదారు కాలమ్ తీసుకొచ్చి.. లంచం ఇస్తే చాలు హక్కుదారుల పేర్లను మార్చే వ్యవస్థను తీసుకురావాలని కుట్రలు పన్నుతున్నరు. పదేళ్ల కింద తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఉండెనో.. అదే మళ్ల తీసుకురావాలని చూస్తున్న కాంగ్రెసుకు పొరపాటున అవకాశం ఇచ్చినా.. తమను నట్టేట ముంచుడు ఖాయమని రైతులు భయపడిపోతున్నరు. మా తలరాతలు మార్చే హక్కు ఇంకొకడికి ఎందుకియ్యాలే.. పైరవీలు, కొట్లాటలు, గొడవలు మాకెందుకు.. ఇవన్నీ తీసుకొచ్చే కాంగ్రెస్ కాలం బొద్దే వద్దు అని తెగేసి చెప్తున్నరు. ధరణి తీసేస్తామంటున్న మోసకారి కాంగ్రెస్‌పై రైతుల అభిప్రాయాలు..

❖ కాంగ్రెస్‌కు అవకాశం ఇయ్యం.

నేరడిగొండ, నవంబర్ 22 : కౌలుదారుల పట్టం కట్టే సే ఇగ ఊళ్లోళ్లే మళ్లీ గొడవలైతయ్. ధరణిని తీసేసి, భూమాత పోర్టల్‌ను తెస్తమని కాంగ్రెసోళ్లు అంటున్నరు. కౌలు, అనుభవదారులు కాలమ్స్ పెడితే మళ్లీ నాదంటే నాదని లొల్లులు షురూ అయితయ్. వేరే పనుల మీద పట్వాల్లో ఉండే భూ యజమానులకు ఇది ఎంతో ఇబ్బందయితది. ఇగ కౌలు చేసుకునేటోళ్లు భూమి నాదే అంటే మొదటికే మోసం వస్తది. కాంగ్రెసోళ్ల పనే గిది. ఊళ్లల్ల పుల్లలు పెట్టే పని మొదలు పెడుతున్నరు. ధరణి పోర్టలే మంచిగున్నది. గదే ఉండాలె. గిట్ల దళారులకు మంచి జేసే పార్టీలను రాష్ట్రం నుంచి ఎల్లగొట్టాలె. అందుకే మళ్లీ కేసీఆర్ సారే రావాలె. కాంగ్రెస్ పార్టీ ధరణిని తీసేస్తే భూములు మళ్లి తారుమారు అవుతాయి. ధరణి ఉండాలంటే తప్పకుండా కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వద్దు.

- జాదవ్ నారాయణ, వాగ్దారి

❖ ధరణి ఉండాలె.. కాంగ్రెస్ పోవాలె

ఇంద్రవెల్లి, నవంబర్22: కాంగ్రెసోళ్ల వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలుపుతమంటున్నరు. రైతులకైతే ధరణి ఉండాలె. అంటే కాంగ్రెస్సే పోవాలె. ఎట్లా అదే పని అయితది. పాత పద్ధతి తెస్తే మేం మళ్లీ ఆఫీసుల చుట్టూ తిరగాలె. వాళ్లు ఏసీల కూర్సొని మేం ఇబ్బందులు పడుతుంటే, ముచ్చట పెట్టుకుంటరు. ప్రజలు ఇబ్బంది పడొద్దనే సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తెచ్చిండ్రు. గిప్పుడు మీ సేవ సెంటర్‌కి పోతే సరిపోద్ది. వాళ్లే అని చూసి చెబుతున్నరు. గింత మంచి పనైతంటే ధరణిని తీస్తరం.. లేస్తేం అని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నరు. గిట్లుంతే వీళ్లేం దుకు మాకు. మంచి చేసేటోళ్లు కావాలె గని, ముంచెటోళ్లెందుకు..? సీఎం కేసీఆర్ చేసినట్లు చేసుడు వీళ్లకు చేతకాదు. అధికారం మీద కాదు.. ప్రజల మీద కొంచమన్నా ప్రేముండాలె. మంచి పనులు చేస్తమని చెప్పాలె. ధరణిని తీసేస్తమనుడు మాత్రం మంచిది గాదు.

- కోవ లాల్‌షావ్, రైతు, చిత్తుపట్ట.